
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 325 | మంగళవారం 7 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# బీజేపీలో వర్గపోరు!

## స్థానిక ఎన్నికల వేళ.. తెలంగాణ బీజేపీలో బిగ్ ట్విస్టు!



- 8న జరిగే సమావేశం నాటికి పరిస్థితిని చక్కదిద్దడం తలకు మించిన భారమే...
- పదాధికారుల సమావేశంలో బయటపడ్డ అంతర్గత విభేదాలు, సమస్యలు
- గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి పాత-కొత్త నాయకులు, వివిధ స్థాయి నాయకుల మధ్య సమన్వయ సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు.
- అంతేకాకుండా జిల్లా నుంచి మండల, గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తల సమన్వయ భేదాలు

**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. పార్టీలో వివిధ స్థాయి నేతల మధ్య సమన్వయలేమి బీజేపీ నాయకత్వానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఈ ఎన్నికల్లో కనీసం 15 జెడ్పీలు గెలిచి రాజకీయంగా సత్తా చాటాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోగా.. దీని సాధనకు పార్టీ పూర్తిస్థాయిలో సంసిద్ధమై ఉందా ఉన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కల్లా.. రాష్ట్రంలో పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో బలపడేందుకు స్థానిక ఎన్నికలు ఏ మేరకు ఉపయోగపడతాయన్న దానిపై నాయకుల్లో స్పష్టత కొరవడింది. పార్టీలో కొంతకాలంగా అంటే గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల - మిగతా 2లో

## ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది.. జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేం

### - విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి



(అంకుశం, విశాఖపట్నం, అక్టోబర్ 7): విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు. "జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ ఉంది. మ్యాచ్‌కు జనం భారీగా హాజరయ్యే అవకాశమున్నందున పోలీసు బందోబస్తు అందించాల్సి ఉంది. విశాఖ నుంచి జగన్ రోడ్ మార్గంలో మాకవరపాలెం వెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయన పర్యటనకు అనుమతి ఇవ్వలేము. ఇదే విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నాం" అని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు.

## వాల్మీకి అందరికీ ఆదర్శనీయం

### - వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్

(అంకుశం తాడేపల్లి, అక్టోబర్ 7): ప్రపంచానికి రామాయణ ఇతిహాసాన్ని అందించిన మహర్షి వాల్మీకి, వేటగాడైన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు అంటూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో సందేశం పంపించారు.




**వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు**

మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషా శ్రీచరణ్, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, ధర్మాన కృష్ణదాస్, పార్టీ సీనియర్ నేతలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, దూలం నాగేశ్వరరావు, బి.వై.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

### అక్టోబరు 20న శ్రీవారి ఆలయంలో

## దీపావళి ఆస్థానం



**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 7**

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు**

దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

## బోయలను ఎస్టీల జాబితాలో చేర్చే వరకు పోరాటం చేస్తా



### వైభవంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు

**అంకుశం న్యూస్ రాయదుర్గం అక్టోబర్ 7**

వాల్మీకి బోధనలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు వాల్మీకి అదయ్యన కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ సంకల్పంచినట్లు మరియు వాల్మీకిలను బోయలను ఎస్ టీ జాబితాలో చేర్చేందుకు చంద్రబాబు. పవన్ కళ్యాణ్. లోకేష్ సహకారంతో కేంద్రం లోని పెద్దలపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు మంగళవారం రాయదుర్గం పట్టణంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి తాలూకా అధ్యక్షుడు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షుడు మలకన్న ల ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు హాజరయ్యారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే కాలవ, వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వాల్మీకుల పెద్దలు పూలమాలవేసి పూజలు నిర్వహిం చారు. అనంతరం శాంతినగర్ లో ఉన్న చంద్రబాబు నాయుడు పార్క్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. పార్క్ లో భక్త కన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కోట లో నూతనంగా నిర్మించిన వాల్మీకుల కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో - మిగతా 2లో

## ప్రత్యేక కమిషన్‌తో కులగణన

**బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం.. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు జరగాలి**

**తెలంగాణ రాష్ట్రం తరహాలో అమలు చేయాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 7**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చేస్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్‌కు విజ్ఞప్తి చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరామన్నారు. విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్‌కు రామకృష్ణ నేతృత్వంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, పార్టీ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పీసీసీ ఉపాధ్యక్షులు - మిగతా 2లో

# బీజేపీలో వర్గపోరు!

-మొదటిపేజీ తరువాయి

తర్వాత నుంచి పాత-కొత్త నాయకులు, వివిధ స్థాయి నాయకుల మధ్య సమన్వయ సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఆదివారం జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలోనూ ముఖ్యనేతల మధ్య సమన్వయలేమి, అంతర్గత సమస్యలు మరోసారి బయటపడ్డాయి. మూడునాలుగేళ్లుగా పలువురు ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా గెలుపొందినా కూడా ఇంకా పార్టీలో పాత-కొత్తల వివాదం కొనసాగుతుండడంపై ముఖ్యనేతలు సైతం పెదవి విరుస్తున్నారు. అంతేకాకుండా జిల్లా నుంచి మండల, గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తల సమన్వయం, ఆయా జిల్లాల్లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జిల్లా అధ్యక్షులు, ముఖ్యనేతలకు ఉన్న స్నేహపూర్వక సంబంధాలు, ఒకరికి ఒకరు సహకరించుకోకపోవడం వంటివి ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరగనుంది. ఆ లోగా అందరికీ సర్ది చెప్పే ప్రయత్నాల్లో నాయకత్వం నిమగ్నమైంది.

**జిల్లాల్లోనూ అంతే..**

జిల్లా పార్టీలో సరైన సమన్వయం లేదంటూ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమాల నిర్వహణ, తదితరాల విషయంలో తన ఎంపీ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షుల తీరుపై నాయకత్వానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పధాదికారుల సమావేశంలో నిలదీశారు. ఈ నేపథ్యంలో వెంటనే ఈ జిల్లాల అధ్యక్షులపై వచ్చిన ఫిర్యాదులపై మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, పార్టీనేత గోలి మధుసూదన్ రెడ్డిలతో ఓ కమిటీని అధ్యక్షుడు రామచందర్‌రావు ఏర్పాటు చేసినట్టు సమాచారం. పార్టీలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా గెలిచిన ప్రజాప్రతినిధులతో జిల్లా నేతలకు సరైన సమన్వయం లేదని పధాదికారుల సమావేశంలోనే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వాపోయారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కూర్చొని కార్యక్రమాలు నిర్ణయించడం తప్ప క్షేత్ర స్థాయిలో అసలు అవి ఏ విధంగా అమలు చేస్తున్నారనేదే నాయకత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే చేసిన విమర్శలు, లేవనెత్తిన అంశాలను సైతం సీరియస్‌గా తీసుకున్న నాయకత్వం.. నేతల మధ్య సమన్వయం, జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలు, తదితర అంశాలపైనా దృష్టి పెట్టినట్టు పార్టీవర్గాల సమాచారం.

# అస్తవ్యస్తంగా రోడ్లు..
# జాతర కైనా పూర్తయ్యేనా

**వరంగల్ :** తెలంగాణ చత్తీస్ ఘడ్ రాష్ట్రాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన 163 జాతీయ రహదారిపై వరంగల్, ములుగు జిల్లాల పరిధిలో రెండు ప్రధాన వంతెనల నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడం వల్ల నిత్యం వేల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించనుండగా, ఈసారి జాతర వరకు కూడా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తారా లేదా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కొన్నేళ్ల క్రితం 317 కోట్ల రూపాయలతో గతంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు వర్షాలుగా విస్తరించేందుకు 163 జాతీయ రహదారి పేరుతో హైదరాబాదు నుండి భూపాలపట్నం వరకు పనులు చేపట్టారు. హైదరాబాదు నుండి ఆత్మకూరు వరకు రహదారి నిర్మాణం పూర్తి చేశారు. హైదరాబాదు నుండి నేరుగా హనుమకొండ నగరానికి రాకుండానే బైపాస్ రోడ్డు ద్వారా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని భూపాలపట్నం వెళ్లడానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక తాడ్వాయి, ఏటూర్ నాగారం, గోవిందరావుపేట మండలాల పరిధిలో కొన్నిచోట్ల అటవీశాఖ క్లియరెన్స్ లేకపోవడంతో రోడ్డు పనులు విస్తరించక పోగా, పలుచోట్ల వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి.ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై ఇరుకైన వంతెన విస్తరణ పనులు ఇటీవలే ప్రారంభించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కటాక్షపూర్ వద్ద చెరువు మత్తడి వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కటాక్ష పూర్ వద్ద వంతెన నిర్మాణం పూర్తిచేసేంతవరకు ప్రస్తుతం ఉన్న లో లెవెల్ కాజ్ వే కు పటిష్టమైన మరమ్మత్తులు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. లో లెవెల్ కాజ్ వే పైన గుంతలు ఏర్పడి వర్షం నీటిలో ప్రమాదాల చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు మాత్రమే రోడ్డు కాస్త మెరుగ్గా ఉండగా మరోవైపు పూర్తిగా దెబ్బతిందని, వరద ఉధృతిలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు భారీ వర్షాలు కురిస్తే ఆ సమయంలో చెరువు మత్తడి పోయడం వల్ల వరద ఉధృతి పెరిగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఫలితంగా పరకాల మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పొంగి ప్రవహించడంతో



రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఇరుకు వంతెన కృంగిపోవడంతో రాకపోకలు నిలిపివేసి కొద్ది రోజులు పరకాల మీదుగా దారి మళ్ళించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ తాత్కాలికంగా రాకపోకలను ఇటీవల పునరుద్ధరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి దగ్గరి మార్గం కావడంతో పాటు నల్గొండ, వరంగల్, ములుగు, జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తాయి. అలాగే తెలంగాణలో పర్యాటక ప్రాంతాలైన రామప్ప, బోగత, లక్నవరంతో పాటు ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం వెళ్లడానికి ఈ మార్గమే ప్రధాన దిక్కుగా మారింది. అయితే కొన్ని ఏళ్ల క్రితం పనులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ ఇరుకుగా మారిన వంతెనల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తుందని విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల తరచుగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, వచ్చే ఏడాది మేడారం జాతరకు వచ్చే వాహనాలకు ఇబ్బందిగా మారే పరిస్థితి కనిపిస్తోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను ఈసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి 150 కోట్ల రూపాయలను మంజూరు చేసి మేడారంలో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి వందరోజులకు అడుగు పెట్టింది. ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను ములుగు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే మేడారం రావడానికి ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు. అసంపూర్తిగా ఉన్న వంతెనల నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, మేడారం వరకు నాలుగు వరసల రహదారి పనులను పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై జాతీయ రహదారుల విభాగం ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ జాతర వరకు అసంపూర్తి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఈ విషయంపై గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, పనులను వేగవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

# జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింది

**– సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**– లైబ్రరీ భవనం ప్రారంభం, అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల పరిశీలన**

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 7:** జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆమె రాప్తాడులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాల్మీకి జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా పాఠశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సునీత బహుమతులు






అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలన్నారు. జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రాప్తాడు మండలం కేంద్రం ఉండే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని.. త్వరలోనే ఇక్కడ క్యాంటీన్ ప్రారంభం కావాలని ఆమె కాంట్రాక్టర్లకు సూచించారు....

## బోయలను ఎస్టీల జాబితాలో చేర్చే వరకు పోరాటం చేస్తా





-మొదటిపేజీ తరువాయి

చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వాల్మీకులు నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దేశ సంస్కృతి సంప్రదాయ ఆప్యాయత అనురాగాలకు వాల్మీకి బోధనలు అద్దం పడతాయాన్నారు

వాల్మీకి రచించిన రామాయణ గ్రంథం మానవ మనుగడకుదారి చూపిందాన్నారు. ఆరు దశాబ్దాలుగా వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని ఎస్టి జాబితాలో చేర్చేందుకు ఉద్యమిస్తున్నామని ప్రస్తుత ముఖ్యమంత్రి నేతృత్వంలో బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు బాధ్యత వహిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో ఆ సేవా సమితి గౌరవాధ్యక్షులు డీ ఈ రామాంజనేయులు, పైతోట సిద్దన్న, ఉప కార్యదర్శి నారాయణ స్వామి, కోశాధికారి నాయకుల చంద్ర శేఖర్, ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, కావలి రవి, మాజీ కౌన్సిలర్స్ తిప్పేస్వామి, రామాంజనేయులు, కామయ్య గారి మహేష్, మీడియా సలహాదారులు కమలాక్షుడు, తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, హనుమంత రాయుడు, కోడగల్ రుద్ర, సేవా సమితి సభ్యులు పైతోట రఘు, ముత్తయ్య, గంగాధర్, శంకర్, రవి, అజయ్ టైలర్ రఘు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి జోగప్ప, సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, ట్రాక్టర్ తిప్పేస్వామి, శ్రీనివాసులు, హనుమంతు, వాల్మీకి యూత్ నాయకుల బండి హరీష్,

పండ్ల రఘు, మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ దానవేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, కనేకల్ మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ కన్వీనర్ సుదర్శన్, శ్రీ లక్ష్మీ నారాయణ యూనియన్ సభ్యులు లక్ష్మీ బజార్, శ్రీ సిద్ధలింగేశ్వర హమాలీ యూనియన్ సభ్యులు పై బజార్, మరియు ఐదు మండలాల వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కమిషన్‌తో కులగణన



-మొదటిపేజీ తరువాయి

కొలనుకొండ శివాజీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, బీసీ సంఘాల నేతలు డాక్టర్ అలా వెంకటేశ్వర్లు, జి.యలమందరావు, కుమ్మర కృష్ణకుమార్, సమాజ్‌వాద్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆర్జేడీ నాయకులు ఆర్ఎస్ యాదవ్ తదితరులతో కూడిన బృందం వినతిపత్రం అందజేసింది. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అభ్యర్థించింది. అనంతరం రాజ్‌భవన్ ఎదుట వివిధ రాజకీయ, బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరులతో రామకృష్ణ మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారాల ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించామని వివరించారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధిలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నమూనాను గవర్నరు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ప్రదర్శించిందని వివరించారు.

## పొన్నం మా జాతిని అవమానించారు

**హైదరాబాద్ :** ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మంత్రుల మధ్య వివాదాన్ని రేపాయి. మీటింగ్ లో పాల్గొన్న సందర్భంగా పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. మాదిగలు అంటే అంత చిన్న చూపా అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అన్న మాటను సమర్ధించుకొని ఇప్పటివరకు స్పందించలేదంటే.. పొన్నం ప్రభాకర్ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. నీ సహచర మంత్రిని దళితుడ్ని అంత మాట అంటే చూస్తూ ఉంటావా అని వివేక్ తీరుపై సైతం అడ్లూరి అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తనకు మద్దతు తెలిపిన వారికి, స్పందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మనకు సమయం విలువ, జీవితం గురించి తెలుసు.. కానీ వారికేం తెలుసు ఆ దున్నపోతుకు అంటూ మాట్లాడారు. ఆ సమయంలో మైక్‌లు ఆయన మాటలు బయటకు వినిపించాయి. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# వాల్మీకిలకు ఎస్టీ రిజర్వేషన్ కూడా త్వరలో సాధ్యమవుతుంది..

– అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 7:** వాల్మీకులకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది.. ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించి వాల్మీకి మహర్షి.. మానవాళికి ఒక సన్మార్గాన్ని సూచించారన్నారు. ఆదికవిగా ఆయన ఎప్పటికీ పూజ్యనీయులన్నారు. బోయలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎస్టీ జాబితా జగన్ చేసిన తప్పిదాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం దీనిపై పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీలు



గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, కాశీ విశ్వేశ్వర దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, వాల్మీకి కుళ్ళాయప్ప, కమ్మూరు నాగరాజు, బోయ నాగరాజు, సుంకన్న, వాల్మీకి పనింద్ర, బోయ శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, రామాంజనేయులు, కృష్ణంరఘు , శివాజీ, శ్రీనివాసులు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బళ్లారి గోపాల్, నాగేష్, శివ, జయరాం నాయక్, మహిళా నాయకురాళ్లు కంటాదేవి, నాయుడమ్మ, రమాదేవి వాల్మీకి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి

– వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

– క్యాంపు కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

– వాల్మీకుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 7:** నేటి సమాజం వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని రాసిన గ్రంథాన్ని నేటి యువత చదవాలనిప్రపంచంలో మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో వాల్మీకి





మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి కులానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి... చరిత్రలో ఎప్పటికీ వాల్మీకి మహర్షి గా నిలిచిపోయారన్నారు. ఆయన రచించిన గ్రంథం రానున్న తరాలకు కూడా ఆదర్శంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాల్మీకులకు మొదటి నుంచి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించింది.. తెలుగుదేశం పార్టీనేనని ఆమె స్పష్టం చేశారు....

## ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గావాయ్ పై దాడిని ఖండించండి

– ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నిరసన



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 7:** సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిహేయమయిందని న్యాయవాదులు ఖండించారు. అనంతపురం న్యాయవాదులు న విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. అదేవిధంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ మంగళవారం అనంతపురం జిల్లా కోర్ట్ ఎదుట ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఈ వెంకట్ రాముడు స్పోర్ట్స్ సెక్రటరీ విజయభాస్కర్ మరియు ఐలు అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప,సతీష్ మాట్లాడుతూ భారత అత్యున్నతమైన న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని, ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైంది అన్నారు. ఇది భారత రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని అటువంటి వ్యక్తి పైన కఠినమైన చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయవ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాతంత్ర వాదులు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్,జి సి ప్రకాష్, నాయకులు,పురుషోత్తం, అశోకు,గిరీష్ లక్ష్మణ్, భరత్, సీనియర్ అడ్వకేట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం కలెక్టర్ దృష్టికి రాప్తాడు నియోజకవర్గ సమస్యలు

– మూడు మండలాల పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

– జిల్లా కలెక్టర్ ఆనంద్ తో మర్యాదపూర్వక భేటీ

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 7:** రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్




గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ తో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల సమస్యలను వివరించారు. ఇటీవల పెండింగ్ లో ఉన్న పనుల గురించి కూడా కలెక్టర్ కు తెలిపారు హంద్రీనీవా ద్వారా నీరు అందించాల్సిన ప్రాంతాల గురించి, ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ ని కోరారు.....

## రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి

– : రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

– : నగరంలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..








**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 07 :** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం అనంతపురం నగరంలోని పాతూరు విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో ఉన్న శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ఘన నివాళులు అర్పించారు.


– ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవంను జరుపుతోందన్నారు. ప్రధాన కేంద్రంగా కర్నూలులో పెద్ద ఎత్తున ఒక ఉత్సవంలా, పండుగలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రతి జిల్లా, మండల స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, చరిత్రలో, పురాణాల్లో మనం చిన్నప్పటి నుంచి చదువుకుంటూ పెరిగిన మహనీయుని గాదను మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవుడు మారగలడు అనేదానికి వాల్మీకి మహర్షిని మించిన ఉదాహరణ మానవజాతి చరిత్రలో ఎక్కడ వెదికినా కనిపించదని, వేటతో జీవిస్తున్న ఆనాటి పరిస్థితుల నుంచి రామాయణాన్ని రచించిన మహనీయుడుగా మారడం అనేది కష్టంతో, ఇష్టంతో మనిషి సాధించలేనిది లేదని చూపించగలిగిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని అన్నారు. మానవాళికి రామాయణం లాంటి ఒక మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు

– అనంతరం శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, వాల్మీకి డైరెక్టర్, నాయిబ్రాహ్మణ, ఇతర డైరెక్టర్లు, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇన్‌టెలిజెన్స్- అందరికీ అందుబాటులో టెక్నాలజీ సేవలు అందుబాటులో ఉండాలి

– టెక్నాలజిష్ట్ గోపికృష్ణారెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విపరీత వేగంతో ముందుకు దూసుకెళ్తున్న టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI). రాబోయే కాలంలో ప్రతి రంగాన్నీ పూర్తిగా మలుపుతిప్పే ఈ టెక్నాలజీని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మేఘాలయ డిజిటల్ అధినేత నల్లమిల్లి గోపి కృష్ణారెడ్డి తెలిపారు. AI గురించి పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన 150o పేజీల సమగ్ర PDF పుస్తకాన్ని (సాఫ్ట్ కాపీ) విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీని అసలు ధర రూ. 599/– కాగా, అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేవలం రూ. 99/–కు అందజేస్తున్నట్లు చెప్పారు. 2001 నుండి ఫోటోగ్రఫీ రంగంలో సక్రియంగా ఉన్న గోపి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఎటువంటి కొత్త టెక్నాలజీ వచ్చినా



ముందుగానే అవగాహన సంపాదించి, దాన్ని ప్రజలకు పంచడం తన ఆనందకర బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఇప్పటి వరకు ఫోటోగ్రఫీపై మూడు పుస్తకాలు రచించడం, అలాగే సుమారు 180 గంటలకు పైగా ట్రైనింగ్ డీవీడీలు రూపొందించడం కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేటి తరానికి AIపై సరైన సమాచారాన్ని అందించాలన్న సందేశంతో ఈ పుస్తకాన్ని ప్రజలకు సమర్పిస్తున్నట్లు గోపి కృష్ణారెడ్డి అన్నారు.


## రామాయణం స్ఫూర్తితో మానవతా విలువలను పెంపొందించుకోవాలి

–ఎస్పీ షెల్కే నచికేత్



**పోరుమామిళ్ల /కడప, అక్టోబర్,07 (అంకుశం పత్రిక):** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధురమైన కావ్యం రామాయణం అని, అటువంటి గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ప్రకాష్ బాబు ఎ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య ఏ.ఆర్ డీఎస్పీ నాగేశ్వరావు, ఆర్.ఐ లు శివరాముడు, టైటాస్ శ్రీశైల రెడ్డి, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనపర్తి ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ ఫండ్స్ తో కొనుగోలు చేసిన ఎక్యుప్మెంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** అనపర్తి ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ ఫండ్స్ తో కొనుగోలు చేసిన ఎక్యుప్మెంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అదేవిధంగా ఇవాళ గైనిక్ వార్డులో ఏసీలను కూడా అమరచడం జరిగిందని అన్ని విధాలుగా అధునాతనమైన సౌకర్యాలను అందించడం జరుగుతుందని కార్పొరేట్ ఆసుపత్రులకు ఏ మాత్రం తీసిపోకుండా ప్రభుత్వం ఆసుపత్రులను అభివృద్ధి చేయడం కోసం కూటమి ప్రభుత్వం పనిచేయడం జరుగుతోందని దానిలో భాగంగానే ఇవాళ ఏరియా హాస్పిటల్ డెవలప్ చేయడం జరుగుతుందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో అనపర్తి మండలం కూటమి నాయకులు, అనపర్తి టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. గోపాలరావు మాట్లాడుతూ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ అతి పవిత్రమైన సర్వోన్నత ఉన్నత స్థాయిన్యాయ వ్యవస్థని రాజ్యాంగ వ్యవస్థకు రక్షకుడని అటువంటి అధిపతిపై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది దాడికి యత్నించడం చాలా విచారకరమని ఆ దాడిని ఖండిస్తున్నామని అన్నారు. అతన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీలు పి.జానకి, ఎన్. శేషు కుమార్, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, సీనియర్ న్యాయవాదులు ఆర్. ఆర్. కె, కొండేపూడి భరత్ కుమార్, లఖాన్ పద్మ కమల కుమారి,కె వి వి సత్యనారాయణ, సూరంపూడి గంగాధరం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ములకల శ్రీహరి, దొమ్మాలపాటి సత్యనారాయణ, బొడ్డ పాటి సురేష్ కుమార్, ఎస్. బి ఎస్ కుమార్ స్వామి,కాకినాడ శ్రీనివాస్ రావు, జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు

## సోలార్ ప్రాజెక్టు కోసం భూసమస్యలు పరిష్కరించాలి

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 07 :** అనంతపురం జిల్లాలోసోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం భూసమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,862 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యత తీసుకుని నెల రోజుల లోపల భూసమస్యల పరిష్కరించాలన్నారు. భూ సమస్యలలో చిన్నచిన్న వాటిని ముందుగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ, సోలార్ ప్రాజెక్టు, నెడ్ క్యాప్, సర్వే శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసుకొని రెండు రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

– ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్నాం

- వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పరిటాల శ్రీరామ్
- ధర్మవరంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ
- త్వరలోనే వాల్మీకులకు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామన్న పరిటాల శ్రీరామ్





**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 7:** వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలంటూ మొదలైన పోరాటానికి మొదట మద్దతు పలికింది పరిటాల కుటుంబమేనని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో జరిగిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా ఎర్రగుంట సర్కిల్ వద్ద నూతనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు వాల్మీకి సంఘం నాయకులు శ్రీకారం చుట్టారు. ఇక్కడ భూమి పూజ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంఘం నాయకులను అభినందించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో శ్రీరామ్ పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకునే విధంగా విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ విగ్రహం సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించే విధంగా ఉంటుందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందన్నారు. ఇందు కోసం వారు చేస్తున్న పోరాటానికి మొదట మద్దతు పలికింది పరిటాల కుటుంబమేనన్నారు. వాల్మీకి రిజర్వేషన్ అంశంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు ఇతర తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కృషి చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కూడా ఇటీవల దీని గురించి ప్రస్తావించారన్నారు. పార్లమెంటులో కూడా దీనిపై పోరాటం చేస్తున్నారన్నారు. త్వరలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న కల నెరవేరుతుందన్నారు.....

## భావితరాలకు ఆదర్శనీయులు మహర్షి వాల్మీకి

- జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు



**పోరుమామిళ్ల /కడప, అక్టోబర్07 (అంకుశం పత్రిక):** భారతీయ ఇతిహాసాన్ని, మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన 'వాల్మీకి మహర్షి' భావితరాలకు ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు అన్నారు. మంగళవారం కడప కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, ఎస్డీసి వెంకటపతి, జిల్లా బీసీ కార్పోరేషన్ ఈడి జయసింహ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అంజల హాజరయ్యారు. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ... భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యిందని ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవి కూడా ఆమహానేయులేనన్నారు. మానవీయ సంబంధాలు, కుటుంబ వ్యవస్థకు సంబంధించి అద్భుతమైన నిర్వచనాన్ని రామాయణ మహా గ్రంథం ద్వారా చాటి చెప్పిన ఆదర్శప్రాయులు వాల్మీకి మహర్షి అన్నారు. రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ... అకుంఠిత దీక్ష, పట్టుదల ఏకాగ్రతకు నిలువెత్తు నిదర్శనం వాల్మీకి మహర్షి అన్నారు. ఆయన జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమన్నారు. వేలాది సంవత్సరాల క్రితం ఆయన రచించిన రామాయణ మహా గ్రంథాన్ని యావత్ మానవాళికి ఆదర్శవంతంగా నిలిచిందని, సమాజానికి చక్కటి విలువలతో కూడిన సందేశాన్ని అందించిన మహాఋషి మహర్షి వాల్మీకి అని ఆయన కొనియాడారు. కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు రామాయణ ప్రాశస్త్యం, వాల్మీకి పురాణం, సమాజంలో వాల్మీకి వర్గాల పరిస్థితులు, రిజర్వేషన్ మొదలైన అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి గూటికి చేరిన వైసీపీ నాయకులు






- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సుభాష్
- కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్ద పీట- మంత్రి

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని ఆదివారపు పేటకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, గ్రామ కన్వీనర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వీరందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఆదివారపుపేట వైసిపి ఎంపీటీసీ బల్ల సుధాకర్ రావు, గ్రామ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్ యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెళ్ల శ్రీను, వరప్రసాద్ తో పాటు 20 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంపై, మంత్రి సుభాష్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంలో చేరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో జరుగుతుందని విశ్వసించి, సీఎం చంద్రబాబుపై అపారమైన నమ్మకంతో పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. ఆదివారపుపేటలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచిందని వారికోసం ఉద్దేశించిన ఆదరణ పథకాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని తిరిగి పునః ప్రారంభించా మన్నారు. బీసీలకు సంబంధించిన అన్ని పథకాలు ఎత్తివేసి వైసిపి అత్యంత హేయంగా పాలించిందన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి, వారి అభివృద్ధికి పెద్దపీట వేసి వేశామన్నారు. హామీల్లో భాగంగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చందకన్న బాబులు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్

- 14 మందికి 9.05 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 7:** సామాన్య నిరుపేదలకు కూడా కార్పొరేట్ తరహాలో వైద్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో ఆయన నియోజకవర్గానికి సంబంధించిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 14 మంది లబ్దిదారులకు 9 లక్షల 5 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి వైద్యాన్ని చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసే విధంగా... చర్యలు తీసుకుందన్నారు. ఇప్పటికే ఈ 15 నెలల కాలంలో వైద్య రంగానికి ప్రభుత్వం చాలా ఖర్చు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని... సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మందికి సహాయం అందించినట్లు చెప్పారు.

# గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలి

- లక్ష సాధనలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి అక్టోబర్ 7:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోగృహ నిర్మాణ ప్రగతిలో... జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇందుకు గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో... గృహ నిర్మాణ సంస్థ అధికారులతో గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థపై జిల్లా కలెక్టర్ సమీక్ష ం అధికారులు లక్ష్య సాధనకు దిశానిర్దేశం జిల్లాలో గృహ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి సోమవారం సాయంత్రం గృహ నిర్మాణ సంస్థపై రెగ్యులర్ సమీక్ష జరుపుతూ పురోగతిని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే నివేదించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వారీగా... ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరు అయిన వారు, ఇల్లు మంజూరు అయినా కట్టని వారి జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రామగిరి, కదిరి అర్బన్, గోరంట్ల, ధర్మవరం అర్బన్, పెనుగొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో జీరో పురోగతి ఉన్నందున వచ్చే వారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సంబంధిత గృహ నిర్మాణ అధికారులను హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి కే. వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీరు లక్ష్మీనారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు జి. శ్రీనివాస్, బి. శంకర్ లాల్, బి. శివకుమార్, ఎన్. వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి రామాయణం రచించిన వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శం

- వాల్మీకి సంఘం నాయకులు బోయ నరసింహులు



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 7:** లోకానికి ఆదర్శం గా రామాయణం రచించిన వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శం అని ధర్మవరం వాల్మీకి సంఘం నాయకులు బోయ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూజలు చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలువురు వాల్మీకి సంఘం నేతలు పాల్గొన్నారు.

## రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** కాకినాడ జిల్లా కాకినాడ లో రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆ దివ్య పురుషుణ్ని స్మరించుకుంటూ వారి చిత్ర పటానికి నివాళులార్పించిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ నుండి అవార్డులు అందుకున్న మండపేట మున్సిపాలిటీ

- కమీషనర్ టివి రంగారావు అభినందించిన ఛైర్పర్సన్ ప్రతివాద



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 07:** జిల్లాలో స్వచ్ఛ మున్సిపల్ కార్యాలయం, స్వచ్ఛ మున్సిపాలిటీగా మండపేట మున్సిపాలిటీ కావడం తో సోమవారం జిల్లా కేంద్రం అమలాపురం లో కలక్టర్ మహేష్ కుమార్ నుండి చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి,కమీషనర్ టివి రంగారావు లు అవార్డులు అందుకున్నారు. స్వచ్ఛాంధ్ర-2025 అవార్డుల ప్రధాన కార్యక్రమం లో భాగంగా రెండు అవార్డులను చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గరాణి మున్సిపల్ కమీషనరు టి.వి రంగారావు లు అందుకున్నారు.కమిషనర్ రంగారావు ను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మండపేట మున్సిపాలిటీ కి స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛ మున్సిపాలిటీ విభాగాల్లో అవార్డులు రావడం పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు.తన హయాంలో మున్సిపాలిటీ కి రెండు విభాగాల్లో అవార్డ్ రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.అందుకు కృషి చేసిన కమిషనర్ రంగారావు,శానిటరి ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు,పారిశుధ్య కార్మికులు,సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది ని ఆమె అభినందించారు. భవిష్యత్తు లో మున్సిపాలిటీ కి మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.